అనుక్షణం ప్రజల పక్షం
RNI NO: TELTEL/2023/87607



అడుగడుగునా జనంతో మమేకం

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..

WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
JV NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103

సంపుటి - 2 సంచిక - 183 శుక్రవారం10 అక్టోబర్ 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## సిజెఐ గవాయ్‌పై దాడి యత్నం కేసు

- రాకేశ్ సభ్యత్వాన్ని రద్దు చేసిన బార్ అసోసియేషన్
- సుప్రీంలో ఎంట్రీని నిధిస్తూ ప్రకటన విడుదల



2లో

## ముంబైలో బ్రిటన్ ప్రధాని స్టార్మర్కు మోడీ స్వాగతం

- ఇరుదేశాల సంబంధాలు బలోపేతంపై స్టార్మర్ వ్యాఖ్యలు
- భారత్ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతోందని కితాబు



2లో

# స్థానిక ఎన్నికలకు బ్రేక్




## రాష్ట్రంలో భారీగా ఐఎఎస్‌ల బదిలీ

- వైద్యారోగ్యశాఖ డైరెక్టర్‌గా కేవీఎన్ చంద్రశేఖర్‌బాబు
- వ్యవసాయ శాఖ డైరెక్టర్‌గా మనజీర్ జిలానీ సమూన్
- ఏపీపీఎస్సీ సెక్రటరీగా పి.రవి శుభాష్

**అమరావతి,అక్టోబర్9(జర్నలిస్ట్ వార్త):** రాష్ట్రంలో భారీగా ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. మొత్తం 31 మంది అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. మిగతా2లో...

## రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం

స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియను నిలిపివేత




2లో

**హైదరాబాద్, అక్టోబర్9(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికలకు తాత్కాలిక బ్రేక్ పడింది.స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల అమలు జీఓ 9పై హైకోర్టు స్టే విధించింది. అలాగే స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ పైనా స్టే విధించి షాక్ ఇచ్చింది. ఈ మేరకు బీసీ రిజర్వేషన్లపై విచారణను 4 వారాలపాటు వాయిదా వేసింది. అనంతరం రెండు వారాల్లోపు అన్ని పార్టీలు కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశించిం ది. గురువారం బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో రెండో రోజు వాదనలు జరిగాయి. ఈ సందర్భ ంగా ప్రభుత్వ వాదనలు విన్న న్యాయస్థానం.. తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేలా జారీ చేసిన జీవో 9పై హైకోర్టు స్టే విధించింది. అయితే, జీవో 9 విడుదల అనంతరం హైకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ మేరకు బుధవారం పిటిషన్లపై న్యాయస్థానం విచారణ చేపట్టి నేటికి వాయిదా వేసింది. ఇవాళ మరోసారి విచారణ చేపట్టిన ధర్మసనం.. ప్రభుత్వం తరఫు వాదనలు విని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో రాష్ట్రంలో ఎన్నికల షెడ్యూల్ తాత్కాలికంగా నిలిచిపోయింది. రాష్ట్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం తరఫున సమగ్రమైన మిగతా2లో...

నోటిఫికేషన్ పైనా స్టే విధిస్తూ ఆదేశాలు
- కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి ఆదేశం
- రెండురోజుల పాటు హైకోర్టులో సమగ్ర వాదనలు
-నోటిఫికేషన్ ఇచ్చాక కోర్టులు జోక్యం చేసుకోరాదన్న ఎజి






## గట్టిగా యత్నించాం

తీర్పు పరిశీలించాక తదుపరి కార్యారణ- మండిపడ్డ డిప్యూటి సిఎం భట్టి

**హైదరాబాద్,అక్టోబర్9(జర్నలిస్ట్ వార్త):** బీసీ రిజర్వేషన్ల అంశంపై రాష్ట్ర రాజకీయాలు వేడెక్కుతున్న వేళ, హైకోర్టు స్టేపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హైకోర్టు తీర్పుపై స్పందించారు. హైకోర్టు ఇచ్చిన తీర్పు కాపీ అందిన తర్వాత పూర్తి మిగతా2లో...

## బిసి రిజర్వేషన్ల జీవో 9పై హైకోర్టు స్టే

## పెంచిన బస్‌చార్జీలు తగ్గించాలి

- రంగారెడ్డి అపార్ట్మెంట్ అద్దెఆర్టీసీ నష్టాలను ప్రభుత్వమే భరించాలి
- బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు
- ఛలో బస్ భవన్ కార్యక్రమంలో ఉద్రిక్తత
- పలువురు బీఆర్ఎస్ నాయకుల అరెస్ట్
- ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డికి వినతి పత్రం అందజేత

**ముషీరాబాద్అక్టోబర్9(జర్నలిస్ట్ వార్త):** ప్రభుత్వం అడ్డగోలుగా పెంచిన బస్ చార్జీలను వెంటనే తగ్గించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఆర్టీసీ బస్సుల చార్జీల పెంపు నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మిగతా2లో...



రాజకీయ ప్రయోజనాలకోసం

## పాకులాట

- రేవంత్ సర్కార్ చేతకానితనం వెల్లడైంది
- బిసి రిజర్వేషన్లపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



**న్యూఢిల్లీ,అక్టోబర్9(జర్నలిస్ట్ వార్త):** కాంగ్రెస్ పార్టీ బీసీలను రాజకీయంగా వాడుకుంటోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. బీసీలకు న్యాయం చేయాలన్న ఆలోచన కాంగ్రెస్ పార్టీకి ఏనాడూ లేదని ఆరోపించారు. బీసీ రిజర్వేషన్లలో ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 9పై హైకోర్టు స్టే విధించడంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. రిజర్వేషన్లలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరించిన విధానం దురదృష్టకరమని పేర్కొన్నారు. రేవంత్ సర్కార్ చేతకాని తనం కారణంగానే.. ఈ తీర్పు వెలువడిందని విమర్శించారు. బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వాలన్న విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ఆయన ఆరోపించారు. అందుకే ముందగానే ప్లాన్ 'బీ'ని సిద్ధం చేసుకుని ఇవాళ హైకోర్టులో తూతూమంత్రంగా వాదనలు వినిపించిందని కిషన్ రెడ్డి విమర్శించారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే.. సుప్రీంకోర్టు రిజర్వేషన్లపై 50? క్యాప్‌ను నిర్దేశిరచిందని గుర్తు చేశారు. ఈ విషయం తెలిసినా.. రాజ్యాంగపరమైన నిబంధనలపై కనీస అవగాహన లేకుండా రేవంత్ సర్కారు వ్యవహరించిందని పేర్కొన్నారు.

## ఆర్థికవృద్ధికి సహకరించాలి

- నిర్ణయాలు, విధానాలు సంబంధాలు పెంచేలా ఉండాలి
- సుంకాల పెంపు, హెచ్1 బీ వీసాకు నిబంధనలపై సీఎం ఆందోళన
- అమెరికా ప్రతినిధుల బృందంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ

**హైదరాబాద్**
అమెరికా, భారత్ మధ్య ఆర్థిక వృద్ధికి దోహదపడే విధానాలు అనుసరిస్తే ప్రపంచానికి ఆదర్శవంతంగా ఉంటుందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి అభిప్రాయపడ్డారుమిగతా2లో...



42శాతం రిజర్వేషన్లకు

## కట్టుబడి ఉన్నాం

బిఆర్ఎస్, బిజెపిలకు చిత్తశుద్ధి లేదన్న పిసిసి చీఫ్



2లో

రాష్ట్రంలో మోగిన స్థానిక సంస్థల

## ఎన్నికల నగారా

- ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసిన రాష్ట్ర ఎన్నికల సంఘం
- మొదటి విడతలో 292 జెడ్పీటీసీ, 2963 ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్లు

**హైదరాబాద్,అక్టోబర్9(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నగారా మోగింది. మొదటి విడత జెడ్పీటీసీ , ఎంపీటీసీ ఎన్నికలకు గురువారం నోటిఫికేషన్‌ను విడుదల చేశారు రిటర్నింగ్ అధికారులు. నేటి నుంచి ఈనెల 11వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 31 జిల్లాల్లో రెండు విడతలుగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు జరుగనున్నాయి. మొదటి విడతలో 31 జిల్లాల్లో 58 రెవెన్యూ డివిజన్లు, 292 జెడ్పీటీసీ, 2963 ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్‌లను స్వీకరించనున్నారు.నామినేషన్‌లు వేసే అభ్యర్థు లు కొంత మేర డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. జెడ్పీటీసీ జనరల్ అభ్యర్థి రూ.5000, రిజర్వేషన్ అభ్యర్థి రూ.2,500 డిపాజిట్ చేయాల్సి ఉండగా.. ఎంపీటీసీ నామినేషన్ దాఖలు చేసే జనరల్ అభ్యర్థి రూ.2,500, రిజర్వేషన్ అభ్యర్థి రూ.1,250మిగతా2లో..

# ముంబైలో బ్రిటన్ ప్రధాని స్టార్మర్కు మోడీ స్వాగతం

**ముంబై, అక్టోబర్9(జర్నలిస్ట్ వార్త):** రెండు రోజుల పర్యటనలో భాగంగా బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ భారత్‌లో పర్యటిస్తున్నారు. ఈ క్రమంలో గురువారం ముంబయిలో ప్రధాని మోదీ–స్టార్మర్ భేటీ అయ్యారు. ఈ సమావేశం కోసం రాజ్‌భవన్‌కు వచ్చిన యూకే ప్రధానిని మోదీ స్వాగతించారు. దీనికి సంబంధించిన చిత్రాలను విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ ఎక్స్ వేదికగా షేర్ చేశారు. రెండు దేశాల మధ్య బలమైన సంబంధాల కోసం కలసికట్టుగా అని రాసుకొచ్చారు. జులైలో భారత్–బ్రిటన్ మధ్య 'స్వేచ్ఛా వాణిజ్యఒప్పందం' (ఎఫ్‌టీఏ) కుదిరిన సంగతి తెలిసిందే. దీంతో ఇరుదేశాల ఉత్పత్తులకు పరస్పర మార్కెట్ ప్రవేశం సులభతరం అవుతుందని అప్పట్లో ఇరుదేశాలు ప్రకటించాయి. ఈ ఒప్పందం నేపథ్యంలోనే 125 మంది ప్రతినిధుల బృందంతో స్టార్మర్ భారత్‌కు వచ్చారు. 2028 నాటికి ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా అవతరించబోతున్న భారత్‌తో బ్రిటన్ ఒప్పందం.. పురోభివృద్ధికి లాంచ్‌పాడ్‌గా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. ఐరోపా సమాఖ్య(ఈయూ) నుంచి తాము వైదొలిగిన తర్వాత భారత్‌తో కుదిరిన ఒప్పందం కీలకమైంద న్నారు. బ్రిటన్ ఎగుమతి చేస్తున్న ఉత్పత్తులపై భారత్ సగటు టారిఫ్ 15శాతం నుంచి 3 శాతానికి తగ్గనుం దని యూకే ప్రభుత్వం వెల్లడించిన సంగతి తెలిసిందే. ద్వైపాక్షిక బంధాలను మరింత విస్తృతం చేయడంపై తాజాగా మోదీ–స్టార్మర్ చర్చలు జరుపుతున్నారు. ముంబయిలోని రాజ్‌భవన్‌లో ఇరు దేశాధినేతలు సమావేశం జరిపారు. అనంతరం సంయుక్త మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్టార్మర్ మాట్లాడుతూ.. భారత ఆర్థిక వ్యవస్థ ఎదుగుదలను ప్రశంసించారు. ఈ ప్రయాణంలో తామూ భాగస్వా మిగా ఉండాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. భారత్ ఇటీవలే జపాన్‌ను అధిగమించి నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. 2028 నాటికి మూ డో ఆర్థికశక్తిగా ఎదగాలని లక్ష్యంగా పెట్టుకున్న ప్రధాని మోదీ నాయకత్వానికి అభినందనలు. ఇక్కడికొచ్చి ఈ పరిస్థితులు చూస్తుంటే మీరు లక్ష్యాన్ని చేరుకునే దిశగా వేగంగా అడుగులు వేస్తున్నట్లు స్పష్టమవుతోంది. ఈ ప్రయాణంలో మేమూ భాగం కావాలనుకుంటున్నాం. వికసిత్ భారత్ స్ఫూర్తితో 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ అవతరిస్తోందన్న నమ్మకం ఉంది' అని కీర్ స్టార్మర్ ప్రశంసించారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తోందన్న అక్కసుతో ఇటీవల భారత్‌పై ట్రంప్ విరుచుకుపడిన సంగతి తెలిసిందే. రష్యా, భారత్..వాటి డెడ్ ఎకానమీలను మరింత దిగజార్చు కునే అవకాశముందని వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్య లకు భారత్ దీటుగా బదులిచ్చింది. తాజాగా యూకే ప్రధాని కూడా ట్రంప్ వ్యాఖ్యలను పరోక్షంగా ఉద్దేశిస్తూ కౌంటర్ ఇచ్చినట్లు తెలుస్తోంది. భారత్–యూకే మధ్య ఖరారైన వాణిజ్య ఒప్పందం గురించి కూడా కీర్ స్టార్మర్ ప్రస్తావించారు. ఇరు దేశాల సంబంధాల్లో ఆ డీల్ ఓ చారిత్రక మైలురాయి అని అభివర్ణించారు. అంతేగాక, నాణ్యమైన ఉన్నత విద్యకు ఈ రోజుల్లో డిమాండ్ పెరుగుతోందని, అందుకే భారత్‌లో మరిన్ని బ్రిటిష్ యూనివర్సిటీలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. సాంకేతికత, సృజనాత్మకత, కృత్రిమమేధలో భారత్, యూకేల మధ్య పరస్పర సహకారం కొనసాగుతుందని తెలిపారు.

# స్థానిక ఎన్నికల ప్రక్రియకు బ్రేక్

(మొదటి పేజీ తరువాయి)

కౌంటర్‌ను దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశించింది. ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేసిన తర్వాత.. రెండు వారాల్లోపు కౌంటర్ దాఖలు చేయాలని పిటిషనర్లకు సూచించింది. హైకోర్టు ఆదేశాలతో స్థానిక సంస్థల ఎన్నికల పక్రియపై సందిగ్ధత నెలకొంది. ఈ క్రమంలో బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లు ఇస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 9పై హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లపై స్టే ఇచ్చింది. రిజర్వేషన్ల అంశంపై విచారణను ఆరువారాలకు వాయిదా వేసింది. నాలుగు బీసీ రిజర్వేషన్లపై రెండురోజుల పాటు సుదీర్ఘంగా వాదనలు విన్న ధర్మాసనం ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. గురువారమే స్థానిక సంస్థల ఎన్నికల కోసం నోటిఫికేషన్ విలువడింది. నోటిఫికేషన్‌పై సైతం హైకోర్టు స్టే విధించింది. దాంతో ఎన్నికల పక్రియ నిలిచిపోనున్నది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు కోసం ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల జీవో నంబర్ 9ని జారీ చేసింది. ఈ జీవోను సవాల్ చేస్తూ బుట్టెంబారి మాధవరెడ్డి, సముద్రాల రమేశ్ హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. బీసీ రిజర్వేషన్లకు మద్దతుగా ఆర్ కృష్ణయ్య, వీ హన్మంతరావుతో పాటు పలువురు ఇంప్లీడ్ పిటిషన్లు వేశారు. ఆయా అన్ని పిటిషన్లను సీజే జస్టిస్ ఏకే సింగ్ నేతృత్వంలోని ధర్మాసనం బుధవారం విచారణ ప్రారంభించింది. తాజాగా రిజర్వేషన్ల అంశంపై గురువారం సైతం వాదనలు కొనసాగాయి. ప్రభుత్వం తరఫున ఏజీ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్ వెలువడిందని కోర్టుకు చెప్పారు. కొందరు ఇది నోటిఫికేషన్ కాదంటున్నారని.. అది తప్పని ఏజీ చెప్పారు. నోటిఫికేషన్‌కు సంబంధించిన పత్రులను ఏజీ ధర్మాసనం ఎదుట ఉంచారు. నోటిఫికేషన్ వచ్చాక న్యాయస్థానాల జోక్యం ఉండదని.. నోటిఫికేషన్ వచ్చాక జోక్యం చేయొద్దని సుప్రీంకోర్టు చెప్పిందన్నారు. అయితే, రిజర్వేషన్లు 50శాతానికి మించకూడదని పిటిషనర్లు తెలిపారు. ఇరువర్గాల వాదనలు విన్న హైకోర్టు ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. రెండువారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని పిటిషనర్లు, ప్రభుత్వానికి నాలుగు వారాలు సమయం ఇచ్చింది. మళ్లీ నాలుగు వారాల తర్వాత రిజర్వేషన్ల అంశంపై విచారణ జరుగనున్నది. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో రెండు రోజుల పాటు సుదీర్ఘ వాదనలు జరిగాయి.ప్రభుత్వం తరఫున ఏజీ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు.

# పెంచిన బస్‌చార్జీలు తగ్గించాలి




(మొదటి పేజి తరువాయి)గురువారం ఛలో బస్‌భవన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు కేటీఆర్, తలసాని శ్రీనివాస్ యాదవ్, పద్మారావు గౌడ్, ముఠా గోపాల్, సికింద్రాబాద్ రెతిఫైల్ బస్టాండ్ నుంచి బస్సు భవన్‌కు ఆర్టీసీ బస్సులో వచ్చారు. అలాగే, మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు, మెహిదీపట్నం నుంచి ఆర్టీసీ బస్సులో బస్సు భవన్‌కు చేరుకున్నారు. ఈ క్రమంలో ఆర్టీసీ క్రాస్ రోడ్డు వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసి ఎక్కడికక్కడ బీఆర్ఎస్ కార్యకర్తలను అదుపులోకి తీసుకొని వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు కేటీఆర్, హరీశ్‌రావును ఆర్టీసీ క్రాస్ రోడ్డు వద్దనే పోలీసులు నిలువరించడంతో తీవ్ర ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలో వారు నడుచుకుంటూ బస్ భవన్‌కు చేరుకొని ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే కేటీఆర్ మాట్లాడుతూ.. అరెస్టు చేసిన వారిని బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 20 నెలల పాలనలో ఐదు సార్లు బస్సు చార్జీలు పెంచారనీ, భార్యకు ఫ్రీ అని భర్తకు, పిల్లలకు టికెట్ రేటు డబుల్ చేశారని ఆరోపించారు. ఇప్పటికే జీవో నెంబర్ 53, 54తో కొత్త వాహనాలపై లైఫ్ ట్యాక్స్ పెంచి ప్రజలపై భారం వేశారన్నారు. ఇలా వాహనాల లైఫ్ ట్యాక్స్‌లు, రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచుతూ ప్రజల రక్తాన్ని పీల్చుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నగరానికి తలమానికంగా ఉన్న మెట్రో రైలును రేవంత్‌రెడ్డి సర్కారు ఆగం చేసిందన్నారు. శాంతియుతంగా



నిరసన తెలిపే హక్కును కూడా కాలరాసిందని, ఇది ఇందిరమ్మ రాజ్యమా? ఎమర్జెన్సీ పాలన? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# 42శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నాం

**హైదరాబాద్,అక్టోబర్9(జర్నలిస్ట్ వార్త):** బీసీల విషయంలో కాంగ్రెస్ పార్టీకి ఉన్న చిత్తశుద్ధి అందరికీ తెలుసని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ పేర్కొన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చాకే స్థానిక ఎన్నికలకు వెళ్తామన్నారు. దేశంలోనే తొలిసారి కులగణన చేసింది తమ ప్రభుత్వమేనని చెప్పారు. బీసీల సంక్షేమం కోసం చేస్తున్న కార్యక్రమాలను వాళ్లు గమనిస్తున్నారని చెప్పారు. బీసీలకు మేలు చేయడా న్ని భారత రాష్ట్ర సమితి, భాజపా నేతలు తట్టుకోలేక పోతున్నారని విమర్శించారు. ఈ వ్యవహారంలో భారత రాష్ట్ర సమితి, భాజపా నేతలు హైకోర్టులో ఇంప్లీడ్ కాలేదన్నారు. ఈ పార్టీల నేతలు చరిత్రహీనులుగా మిగిలిపోతారని వ్యాఖ్యానించారు. ఈ విషయంలో మరోమారు చర్చించి ముందుకు వెళతామని అన్నారు.

# రాష్ట్రంలో మోగిన స్థానిక సంస్థల ఎన్నికల నగారా

(మొదటి పేజీ తరువాయి)

మండల పరిషత్ కార్యాలయాల్లో జెడ్పీటీసీ నామినేషన్లను స్వీకరించ నుండగా.. ఎంపీటీసీ స్థానాలకు క్లస్టర్ స్థాయిలో నామినేషన్లు స్వీకరించనున్నారు. అలాగే సంగారెడ్డి జిల్లాలో తొలి విడతలో జహీరాబాద్, నారాయణఖేడ్ డివిజన్లలోని 12 జెడ్పీటీసీ, 129 ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్లు స్వీకరించనున్నారు అధికారులు. మెదక్ జిల్లాలో మెదక్ డివిజన్ పరిధిలోని 10 జెడ్పీటీసీ, 99 ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్ల స్వీకరణ జరుగనుంది. తెలంగాణలో మొదటి విడత జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైంది. మొదటి విడత నోటిఫికేషన్‌ను రిటర్నింగ్ అధికారులు జారీ చేశారు. ఈ నెల 11 వరకు అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరించనున్నారు. మొదటి విడతలో 292 జడ్పీటీసీ, 2,964 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. గత నెల 29న రాష్ట్ర ఎన్నికల సంఘం స్థానిక ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసింది. మొత్తం ఐదు దశల్లో ఎలక్షన్స్ నిర్వహించన్నారు. తొలి రెండు దశల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ.. మిగతా మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్నారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు– తొలివిడతలో నామినేషన్ల స్వీకరణ: అక్టోబర్ 9 కాగా, స్వీకరణకు చివరి తేదీ: అక్టోబర్ 11, పరిశీలన: అక్టోబర్ 12, నామినేషన్ల ఉపసంహరణ– అక్టోబర్ 15, ఎన్నికల తేదీ– అక్టోబర్ 23, ఓట్ల లెక్కింపు– నవంబర్ 11గా నిర్ణయించారు. దీంతో తెలంగాణ రాష్ట్రంలో ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైంది. తొలి విడత ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల నామినేషన్ల స్వీకరణకు రిటర్నింగ్ అధికారి నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ నెల 11 వరకు అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరించనున్నారు. తొలి విడతలో 292 జడ్పిటిసిలు, 2964 ఎంపిటిసి స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి. తొలి రెండు దశల్లో ఎంపిటిసి, జెడ్పిటిసి, మిగతా మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్నారు.

# గట్టిగా యత్నించాం

(మొదటి పేజీ తరువాయి)

అవగాహన చేసుకుని తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకుంటామని ఆయన తెలిపారు. హైకోర్టు 2025 సెప్టెంబర్ 30లోపు ఎన్నికలు జరపాలని స్పష్టంగా చెప్పింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు మేము గట్టి ప్రయత్నం చేశాం. కానీ, 2018లో బీఆర్ఎస్ ప్రభుత్వం రిజర్వేషన్ పరిమితిని 50 శాతం కట్‌ఆఫ్ చేసి చట్టం చేసింది. ఆ సమయంలో వారు ఓబీసీ రిజర్వేషన్‌పై ఎలాంటి కసరత్తు చేయలేదని భట్టి విక్రమార్క అన్నారు. ఇప్పుడు బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీలు మాపై నిందలు వేస్తున్నాయి. కానీ ప్రజలు అమాయకులు కాదు, బీసీ సంఘాల నాయకులు అంతకంటే అమాయకులు కాదు. ఎంపిరికల్ డాటా లేకుండా రిజర్వేషన్ ఇవ్వలేమని కోర్టు అప్పటికే చెప్పింది. అందుకే మేము శాస్త్రీయంగా సిపెక్ సర్వే నిర్వహించాం. దానిని బిల్లు రూపంలోకి తెచ్చాం. ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తపడ్డాం అని స్పష్టం చేశారు. మేము అసెంబ్లీలో ఆమోదించిన బిల్లు గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉంది. తెలంగాణ శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిన బిల్లును ఆపింది ఎవరు? బీజేపీ ప్రభుత్వం కదా? వాళ్లే బీసీలకు న్యాయం అడ్డుకుంటున్నారు. బీఆర్ఎస్ 50 శాతం స్లాబ్ దాటకు ండా చట్టం చేసిందంటే అదే నిరూపణ. బీసీల నోటికాడి ముద్ద ను రెండు పార్టీలు లాక్కున్నాయని భట్టి విమర్శించారు. అందుకే మేము జీఓ 9 జారీ చేశాం. సర్వేలో పాల్గొనని పార్టీలు ఇవాళ మాపై విమర్శలు చేస్తూ తగుద నమా అంటున్నాయి. మిమ్మల్ని ప్రజలు క్షమించరు. న్యాయ స్థానాల్లో, రాజకీయంగా కూడా 42 శాతం రిజర్వేషన్ కోసం మా పోరాటం కొనసాగుతుందని భట్టి విక్రమార్క స్పష్టం చేశా రు. మేము బీసీ రిజర్వేషన్ల కోసం ధర్నాలు చేసినప్పుడు బీఆర్ ఎస్, బీజేపీ పార్టీలు ఎక్కడ ఉండేవి? అప్పట్లో మాతో రాలేదు, ఇప్పుడు రండి అంటున్నారని అంటూ ఆయన ఎద్దేవా చేశారు.

# సిజెఐ గవాయ్‌పై దాడి యత్నం కేసు

**న్యూఢిల్లీ, అక్టోబర్9(జర్నలిస్ట్ వార్త)::** సుప్రీం చీఫ్ జస్టిస్ గవాయ్‌పై దాడికి పాల్పడిన న్యాయవాది రాకేశ్ కిశోర్‌పై సుప్రీంకోర్ట్ బార్ అసోసియేషన్ చర్యలు ప్రారంభించింది. రాకేశ్ సభ్యత్వాన్ని రద్దు చేసింది. దీంతోపాటు న్యాయస్థానం ప్రాంగణంలోకి కూడా ప్రవేశించకుండా ఆయన ఎంట్రీ కార్డును రద్దు చేసింది. తాజా ఉత్తర్వులు తక్షణమే అమల్లోకి వస్తాయని గురువారం విడుదల చేసిన ఓ ప్రకటనలో వెల్లడించింది. సుప్రీంకోర్టులో భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ పై ఓ న్యాయవాది దాడి చేసిన ఘటన తీవ్ర కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఇలాంటి అస్థిరమైన ప్రవర్తన కోర్టు అధికారికి పూర్తిగా తగదని, వృత్తిపరమైన నీతిని తీవ్రంగా ఉల్లంఘించడమేనని పేర్కొంది. సుప్రీంకోర్టు గౌరవాన్ని కూడా కాలరాయడమేనని తెలిపింది. న్యాయవాది రాకేశ్ కిశోర్ చేసిన దాడి స్వతంత్ర న్యాయవ్యవస్థపై.. పవిత్రమైన కోర్టు గది కార్యకలాపాలపై జరిగిన ప్రత్యక్ష దాడిగా అభివర్ణించింది. కాగా.. ఘటన నేపథ్యంలో బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఇప్పటికే రాకేశ్ కిశోర్ లాయర్ లైసెన్స్‌ను తాత్కాలికంగా సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇటీవల ఓ కేసు విచారణ సమయంలో సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్‌పై లాయర్ కిశోర్ తన కాలి బూటుతో దాడికి యత్నించారు. భద్రతా సిబ్బంది అప్రమత్తమై దాన్ని అడ్డుకొని ఆయన్ను బయటకు తరలించారు. ఈ క్రమంలో ఆయన 'సనాతన ధర్మాన్ని అవమానిస్తే సహించేది లేదు' అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సీజేఐ స్పందిస్తూ.. ఇలాంటి బెదిరింపులు తనను ప్రభావితం చేయలేవన్నారు. ఈ ఘటనను ప్రధాని మోదీతో సహా పలు రాజకీయ పార్టీల అగ్రనేతలు, న్యాయవాదుల సంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు.

# రాష్ట్రంలో భారీగా ఐఎఎస్‌ల బదిలీ

(మొదటి పేజీ తరువాయి)

ఈ మేరకు సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా గురువారం ఆదేశాలు జారీ చేశారు. వీరిలో వివిధ సంస్థల డైరెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, సబ్ కలెక్టర్లు బదిలీ అయిన వారిలో ఉన్నారు. వైద్యారోగ్య,కుటుంబ సంక్షేమ డైరెక్టర్‌గా కేవీఎన్ చంద్రశేఖర్‌బాబు ,వ్యవసాయశాఖ డైరెక్టర్: మనజీర్ జిలానీ సమూన్, ఏపీపీఎస్సీ సెక్రటరీ: పి.రవి శుభాష్, ఏపీఎస్‌పీడీసీఎస్ చైర్మన్ అండ్ ఎండీ: శివశంకర్ లోతేటి, ఏపీ పౌరసరఫరాల కార్పొరేషన్ వైస్ చైర్మన్, ఎండీ:ఎస్.ఢిల్లీరావు, ఇంటర్ విద్య డైరెక్టర్: పి.రంజిత్ బాషా, ఏపీ హౌసింగ్ బోర్డు కార్పొరేషన్ వైస్ చైర్మన్, ఎండీ: పి.అరుణ్‌బాబు, అడిషనల్ సీసీఎల్ఏ అండ్ సెక్రటరీ: జేవీ మురళి, అడిషనల్ సీసీఎల్ఏ అండ్ జాయింట్ సెక్రటరీగా టీఎస్ చేతన్, ఏపీ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ వైస్ చైర్మన్,ఎండీ:బి.నవ్యఏపి ఎయిర్ పోర్టు డెవలెప్మెంట్ కార్పోరేషన్ లిమిటెడ్ ఎండి: సివి ప్రవీణ్ ఆదిత్య,ఇన్వర్మెషన్ అండ్ పబ్లిక్ రిలేషన్స్, ఎక్స్ అఫీషియో డిప్యూటీ సెక్రటరీ జనరల్ అడ్మినిష్ట్రేషన్: కె ఎస్ విశ్వనాథ్,సివిల్ సప్లైస్ అండ్ ఎక్స్ అఫిషియో డిప్యూటీ సెక్రటరీ (వినియోగదారుల వ్యవహారాలు) : ఆర్ గోవిందరావు, ఏపి స్టేట్ కమిషన్ ఫర్ షెడ్యూల్ క్యాస్ట్ సెక్రటరీ: ఎస్ చిన్న రాముడు, ఏపి ట్రాన్స్ కో జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్: జి సూర్యసాయి ప్రవీణ్ చంద్, బాపట్ల జాయింట్ కలెక్టర్,అడిషనల్ డిస్టిక్ట్ మెజిస్ట్రేట్: భావనా, సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంట్ ప్రభుత్వ డిప్యూటీ సెక్రటరీ: సి విష్ణు చేతన్,వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ డిప్యూటీ సెక్రటరీ: ఎస్ఎస్ సోబికా,ఏపీ మేరిటైమ్ బోర్డు, సీఈవో, ఏపీ మ్యారిటైం బోర్డు ఇన్‌ఫ్రాస్టెక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పూర్తి అదనపు బాధ్యతలు: అభిషేక్ కుమార్,ర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్, అడిషనల్ డిస్టిక్ట్ మెజిస్ట్రేట్: నూరుల్ కోమర్,రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ : రాహూల్ మీనా,కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ర్, అడిషనల్ డిస్టిక్ట్ మెజిస్టేట్: అపూర్వ భరత్ శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్,అడిషనల్ డిస్ట్రిట్ మెజిస్ట్రేట్ : మంత్రి మౌర్య భరద్వాజ్, హౌసింగ్ డిపార్టుమెంట్ డిప్యూటీ సెక్రటరీ : సహదిత్ వెంటక్ త్రివినాగ్,ఏపీ డైయిరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ, ఏపీ అమూల్ ప్రాజెక్ట్ స్పెషల్ ఆఫీసర్: మురళీధర్ కొమ్మిశెట్టి (ఐఆర్ఎస్ అధికారి),ఏపీ లెథర్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ వీసీ ఎండీ: ప్రసన్న వెంకటేష్.,యువజన సర్వీసులు,ఎండి ఏపి సొసైటీ ఫర్ ట్రైనింగ్ అండ్ ఎంఎ÷–లాయిమెంట్ ప్రమోషన్ కమిషనర్ భరణి (ఐఎఫ్ఎస్ అధికారి), అల్లూరి సీతారామరాజు జిల్లా జాయింట్ కలెక్టర్, అడిషనల్ డిస్టిక్ట్ మేజిస్ట్రేట్: తిరుమణి శ్రీపూజిత నియమితులయ్యారు.

# రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం

## ● స్థానిక సంస్థల ఎన్నికల పక్రియను నిలిపివేత

**హైదరాబాద్,అక్టోబర్9(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల పక్రియను నిలిపేసినట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఈ మేరకు సెప్టెంబర్ 29న విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్ నిలిపివేస్తున్నట్లు పేర్కొంది. హై కోర్టు ఉత్తర్వుల మేరకు ఎన్నికల పక్రియ ఆపేసినట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం వెల్లడించింది.రాష్ట్రవ్యాప్తంగా జరుగనున్న ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలపై జారీ చేసిన గెజిట్‌ను నిలిపివేస్తూ ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు ఇచ్చిన తాజా తీర్పు మేరకు సెప్టెంబర్ 29న విడుదల చేసిన ఎన్నికల నోటిఫికేషన్‌ను తాత్కాలికంగా సస్పెండ్ చేసినట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. హైకోర్టు ఆదేశాలు అందిన వెంటనే ఎన్నికల పక్రియను నిలిపివేస్తూ ఎన్నికల కమిషన్ గెజిట్ విడుదల చేసింది. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా అమలులోకి వచ్చిన మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ కూడా తాత్కాలికంగా రద్దు అయ్యింది. ఎన్నికల పక్రియను కొనసాగించాలా లేదా అన్నదానిపై హైకోర్టు తుది ఆదేశాల తర్వాతే నిర్ణయం తీసుకుంటామని ఎన్నికల కమిషన్ స్పష్టం చేసింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల వేళ ఊపందుకున్న రాజకీయ వాతావరణం కొంత శాంతించింది.

# ఆర్థికవృద్ధికి సహకరించాలి

(మొదటి పేజి తరువాయి)

. అమెరికా తీసుకుంటున్న నిర్ణయాలు, అనుసరిస్తున్న విధానాలు సానుకూల దృక్పథంతో రెండు దేశాల మధ్య సంబంధాల ను మరింత పెంపొందించేలా ఉండాలని ఆకాంక్షించారు. ఇటీవల అమెరికా పెంచిన సుంకాలు, హెచ్1 బీ వీసాలపై విధించిన కఠిన నిబంధనలపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి నిర్ణయాలు ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేయటంతో పాటు అస్థిరతకు, అపార్థానికి దారి తీస్తాయన్నారు. తెలంగాణకు వచ్చిన అమెరికా ప్రతినిధుల బృందంతో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తన అభిప్రాయాలను పంచుకున్నారు. వారితో గురువారం హైదరాబాద్‌లోని సచివాలయంలో సీఎం సమావేశమయ్యారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రైజింగ్ భవిష్యత్తు ప్రణాళికలను వివరించారు. పాలకులు మారితే విధానాలు మార్చుకోవాల్సిన అవసరం లేదనీ, రాష్ట్ర అభివృద్ధి విషయంలో ఉత్తమమైన విధానాలను ప్రభుత్వం ఇప్పటికీ కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఇప్పటికే ఐటీ, ఫార్మా రంగాల పెట్టుబడులకు గమ్యస్థానంగా హైదరాబాద్ ప్రపంచ నగరంగా అందరినీ ఆకర్షిస్తోందనీ, దేశ విదేశాల నుంచి పెట్టుబడులు పెట్టేందుకు ప్రపంచ దిగ్గజ కంపెనీలు ఇక్కడికి వస్తున్నాయని తెలిపారు. హైదరాబాద్ ఇప్పుడు న్యూయార్క్, టోక్యో, దక్షిణ కొరియాతో పోటీ పడుతోందనీ, ఇక్కడ మౌలిక సదుపాయాలు, తయారీ సామర్థ్యాలను మెరుగుపరచడంలో ప్రపంచ ప్రమాణాలకు సవాలుగా ఉందని ఆయన అన్నారు. జీఎస్డీపీ, తలసరి ఆదాయంలో తెలంగాణ అనూహ్య పురోగతి సాధించిందనీ, 2034 నాటికి ఒక ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దుతామని చెప్పారు.2047 నాటికి 3 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి సాధించాలనేది ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని ముఖ్యమంత్రి వారికి తెలిపారు. హైదరాబాద్‌లో గేమ్ ఛేంజర్ ప్రాజెక్టులు చేపడుతున్నామని సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు. భారత్ ఫ్యూచర్ సిటీతో పాటు రీజినల్ రింగ్ రోడ్, రీజినల్ రింగ్ రైల్, మాన్యుఫాక్చర్ జోన్లు అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. డ్రై పోర్ట్ ఏర్పాటు చేసి పొరుగున ఉన్న ఏపీలో మచిలీపట్నం పోర్ట్ వరకు 12 లేన్ గ్రీన్ ఫీల్డ్ హైవే, రైల్ కనెక్టివిటీ ఉండేలా రవాణా సదుపాయాలు విస్తరిస్తున్నట్టు చెప్పారు. హైదరాబాద్ నుంచి చైన్నై వరకు, హైదరాబాద్ నుంచి బెంగుళూరుకు బుల్లెట్ ట్రైన్ ఏర్పాటు చేసే ప్రతిపాదనలున్నాయన్నారు. హైదరాబాద్‌లో మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు చేపట్టామనీ, సిటీలో ఇప్పుడున్న మెట్రో రైలును అన్ని ప్రాంతాలకు విస్తరిస్తున్నట్టు చెప్పారు. మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్ తెలంగాణ ఆర్థిక వ్యవస్థను ముందుకు తీసుకెళ్లడానికి కొత్త మార్గాలను తెరుస్తుందని ముఖ్యమంత్రి అన్నారు.

# సమాచార హక్కు చట్టం ప్రజల హక్కు

## -తాహాశీల్దార్ నాగరాజు



**బయ్యారం/అక్టోబర్ 9( జర్నలిస్టు వార్త):** సమాచార హక్కు చట్టం ప్రజల హక్కు అని, సమాచారం ఏ శాఖ నుండి అయినా తీసుకుని హక్కు ప్రతి వ్యక్తికి ఉందని బయ్యారం మండల తాహాశీల్దార్ నాగరాజ్ అన్నారు. జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశానుసారం సమాచార హక్కు చట్ట వారోత్సవాల సందర్భంగా రెవిన్యూ సిబ్బందితో ప్రతిజ్ఞ చేపించారు.మండల తాహాశీల్దార్ కార్యాలయంలో గురువారం గ్రామ అధికారులు,ఆర్ ఐ ఇతర రెవిన్యూ సిబ్బందితో సమాచార హక్కు చట్టం,దాని హక్కుల గురించి వివరించారు.సమాచార హక్కు చట్టం వారోత్సవాలు ఈ నెల 5 నుండి 12 వరకు జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు.సమాచార హక్కు చట్టం ద్వారా ప్రతి వ్యక్తికి తమకు కావలసిన సమాచారం కొంతకాల పరిమితి వ్యవధిలో తీసుకోవడం జరుగుతుందని,సమాచార హక్కు చట్టం ద్వారా నిక్షిప్తమైన సమాచారం అధికారుల నుండి అందుతుందని తెలిపారు.గతంలో ఈ అవకాశము లేదని,2005 సమాచార హక్కు చట్టం ద్వారా ఇంప్లిమెంట్ చెయ్యడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ సందీప్, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మీనారాయణ, సీనియర్ అసిస్టెంట్,జిపిఓలు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రేస్ పార్టీకి రాజీనామ చేసి బి ఆర్ ఎస్ లో చేరిన కొలిపాక వెంకటేష్.



**వేలేరు/అక్టోబర్ 9(జర్నలిస్ట్ వార్త):** వేలేరు మండలంలోని పీచర గ్రామానికి చెందిన కొలిపాక వెంకటేష్, స్టేషన్ ఘన్ పూర్ కాంగ్రేస్ పార్టీ అసెంబ్లీ యూత్ ప్రధాన కార్యదర్శి పదవికి రాజీనామ చేయగా ఆయనతో పాటుగా పీచర గ్రామానికి చెందిన మహమ్మద్ హరీఫ్, జల్తారి రఘు, తదితరులు కూడా కాంగ్రేస్ పార్టీకి రాజీనామ చేసి గురువారం జనగామ జిల్లాలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గ మాజీఎంఎల్ డా.టి రాజయ్య సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి డా.టి రాజయ్య గులాభి కండువాలు కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈసంధర్భంగా రాజయ్య మాట్లాడుతూ కాంగ్రేస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు పరచడంలో పూర్తిగా విఫలమైన సంధర్భంగా కాంగ్రేస్ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలోకి వలసలు ప్రారంభమయ్యాయని తెలిపారు, ఈకార్యక్రమంలో మాజీజడ్పిటీసి కీర్తి వెంకటేశ్వర్లు, మల్కిరెడ్డి రాజేశ్వర్రెడ్డి, మరిజె నర్సింగారావు, పిఎసిఎస్ డైరెక్టర్ మాచర్ల కనుకరాజు, మండల అధికార ప్రథినిధి మారబోయిన రాజుగౌడ్, కొయ్యడ మహెందర్, గ్రామశాఖఅధ్యక్షుడు పోలు తిరుపతి, దేవరాజుల జంపయ్య, ఎర్రగొల్ల ఎల్లయ్య, సట్ల రవిందర్ తదితరలు పాల్గొన్నారు.

# స్వచ్ఛందంగా 27వ సారి రక్తదానం చేసిన పోలపల్లి రంజిత్ రెడ్డి




**స్టేషన్ ఘన్పూర్/అక్టోబర్9 (జర్నలిస్ట్ వార్త) :** హనంకొండ లోని రెడ్ క్రాస్ సొసైటీ లో చిల్పూర్ మండ లంలోని మల్కాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు పోలేపల్లి రంజిత్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా 27 వ సారి రక్తదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పోలేపల్లి రంజిత్ రెడ్డి మాట్లాడుతూ తన పుట్టిన రోజు సందర్భంగా స్వచ్ఛందంగా 27 వ సారి రక్తదానం చేయడం జరిగింది అన్నారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని అందుకే రక్తదానం చేయ డం జరిగింది అన్నారు. ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని కోరారు.ప్రతి ఒక్కరు ఇచ్చే రక్తం ఎందరో ప్రాణాలు నిలబెడుతుందన్నారు. జన్మది నం సందర్భంగా సేవచేయాలనే లక్ష్యంతో ప్రతి సంవ త్సరం లాగానే ఈ సంవత్సరం కూడా రక్తదానం చేయ డం జరిగింది అన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన

## - త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశాలు



**ధర్మసాగర్/అక్టోబర్9 (జర్నలిస్ట్ వార్త):**ధర్మసాగర్ మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో నిర్మించిన నమూనా ఇందిరమ్మ ఇంటిని తెలంగాణ గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ వీ.పి. గౌతమ్ (ఐఏఎస్) పరిశీలించారు. ఈ సందర్భంగా మండల పరిధిలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ ప్రగతిని ఎ.ఈ. సుష్మ గారిని అడిగి తెలుసుకున్నారు. ఇళ్ల నిర్మాణం, చెల్లింపులు త్వరితగతిన పూర్తిచేయాలని సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ప్రాజెక్టు అధికారి సిద్దార్థ్, డి.ఇ. రవీందర్, తహసీల్దార్ సదానందం, ఎంపీడీవో అనిల్కుమార్, ఎం.పి.ఓ అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

## సజావుగా ధాన్యం కొనుగోలు జరిగేలా

# పటిష్ట కార్యాచరణ రూపొందించాలి ...

## అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి



**ఖమ్మం బ్యూరో/అక్టోబర్9 (జర్నలిస్ట్ వార్త):** కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌళిక వసతుల ధాన్యం రవాణాకు అవసరమైన వాహనాలను సన్నద్ధం చేయాల అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి అన్నారు.

టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు సన్నాహక సమావేశంలో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం ఖరీఫ్ సీజన్ లో 2.95 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు విజయవంతంగా జరిగిందని అన్నారు. ఈ సంవత్సరం 3.69 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతులు పండించిన వరి పంట విస్తీర్ణం, పంట కోతల సమయం, కొనుగోలు కేంద్రాలకు ఎప్పుడు పంటలు తీసుకుని వస్తారనే అంశం వ్యవసాయ శాఖ ప్రణాళిక బద్ధంగా షెడ్యూల్ చేయాలని అన్నారు. సన్న రకం, దొడ్డు రకం దాన్యం కొనుగోలుకు వేర్వేరు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో వచ్చే ధాన్యం అంచనా ప్రకారం అవసరమైన వెయింగ్, తేమ యంత్రాలు, ప్యాడీ క్లీనర్, టార్ఫాలిన్, గన్ని సంచులు మొదలైన మౌళిక వసతులు ఉండేలా చూడాలని అన్నారు. త్రాగు నీరు, విద్యుత్ సరఫరా, లైట్లు మొదలగు సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రైతుల ఇంటికి గన్నీ బ్యాగులు ఇవ్వడానికి వీలు లేదని అన్నారు. కొనుగోలు కేంద్రంలో అందుబాటులో ఉన్న బస్తాల వివరాలను ఎప్పటికప్పుడు నోటీసు బోర్డులో అప్ డేట్ చేయాలని అన్నారు. ఓపిఎంఎస్, ప్రోక్యూర్మెంట్ సెంటర్ సెల్ఫ్ అసెస్మెంట్ పోర్టల్ పిపిసి అప్ గ్రేడేషన్ పై శిక్షణ ఇస్తామన్నారు.ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రైస్ మిల్లులకు తరలించేలా పటిష్ట వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారి గంగాధర్,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ జి. శ్రీలత,



జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీం, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, మండల ప్రత్యేక అధికారులు, సెంటర్ ఇన్చార్జి లు ఐ.కె.పి., సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శిగా

# నాయుడు రాఘవరావు నియామకం

**సత్తుపల్లి/అక్టోబర్ 9(జర్నలిస్ట్ వార్త):** బీజేపీ పార్టీలో సంస్థగతంగా ప్రతి మూడు సంవత్సరాలకొకసారి నూతన మండల, జిల్లా ,రాష్ట్ర, జాతీయ కమిటీలు ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నుకోవడం ఆనవాయితీ.దానిలో భాగంగా సత్తుపల్లి మండలం కిష్టాపురం గ్రామానికి చెందిన నాయుడు రాఘవరావును ఖమ్మం జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శిగా జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటీశ్వరావు మరియు రాష్ట్ర అధ్యక్షులు నారపరాజు రామచంద్ర రావు నియమించినట్లు తెలియజేశారు. ఆర్ ఎస్ ఎస్ నేర్పుతున్న దేశభక్తి, క్రమశిక్షణ, నిజాయితీ తో కూడిన జీవన విధానం, సమాజం పట్ల బాధ్యత, సాంస్కృతిక జాతీయ వాదం మొదలైన అంశాలకు ప్రభావితం అయి రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ లో చురుకైన కార్యకర్త గా అనేక బాధ్యతలు నిర్వహించడం జరిగింది. 2014 నుంచి 2017 వరకు బీజేపీ లో యాక్టివ్ గా పనిచేయడం జరిగింది.మొదటిసారి 2017 -2021 వరకు ఖమ్మం జిల్లా కార్యదర్శి గా,2021నుంచి 2025 సెప్టెంబర్ వరకు రెండవ సారి కూడా ఖమ్మం జిల్లా కార్యదర్శి గా బాధ్యతలు నిర్వహించడం జరిగింది.



ఈ సందర్భంగా రాఘవరావు మాట్లాడుతూ నిజాయితీ గా పనిచేస్తే సామాన్యులకు సైతం బీజేపీ పెద్దపీట వేస్తుందనేది తన నియామకం వలన ఋజువు అయ్యిందని,జిల్లా ప్రధాన కార్యదర్శి గా బాధ్యత రావడం చాలా సంతోషంగా ఉందని,ఇంకా రెట్టించిన ఉత్సాహంతో ఇకముందు కూడా కష్టపడి పనిచేస్తూ బీజేపీని ఇంకా క్షేత్రస్థాయిలో విస్తరించడానికి అహర్నిశలు పనిచేస్తానని,నా మీద విశ్వాసం తో ఈ బాధ్యత ఇచ్చిన పెద్దల నమ్మకాన్ని వమ్ము కానివ్వకుండా కష్టపడి పనిచేస్తానన్నారు.జిల్లా ప్రధాన కార్యదర్శి గా అవకాశం ఇచ్చిన జిల్లా అధ్యక్షులు ,మిత్రులు నెల్లూరి కోటేశ్వరరావు, రాష్ట్ర అధ్యక్షులు నారపరాజు రామచంద్రరావు ,జాతీయ నాయకులు తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల సహా ఇంచార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. అంతేకాక సత్తుపల్లి నియోజకవర్గ మండల,జిల్లా, రాష్ట్ర నాయకులకు, ఖమ్మం జిల్లాసీనియర్ నాయకులకు, పూర్వ అధ్యక్షులకు ధన్యవాదాలు,కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు.


# స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పకడ్బంది చర్యలు..

## స్థానిక సంస్థల ఎన్నికల పరిశీలకులు క్రిష్ణ ఆదిత్య

**ఖమ్మం బ్యూరో/అక్టోబర్9 (జర్నలిస్ట్ వార్త):** జిల్లాలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని స్థానిక సంస్థల ఎన్నికల పరిశీలకులు క్రిష్ణ ఆదిత్య అన్నారు.కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో ఎన్నికల పరిశీలకులు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ లతో కలిసి సంబంధిత నోడల్ అధికారులతో గురువారం ఎన్నికల నిర్వహణపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఎన్నికల పరిశీలకులు క్రిష్ణ ఆదిత్య మాట్లాడుతూ గతంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ఎక్కడైనా కోర్టు కేసులు నమోదు అయ్యాయా, రీపోల్ జరిగిందా వంటి అంశాలను పరిశీలించి రిపోర్టు అందించాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు సిబ్బందికి అవసరమైన శిక్షణ సంపూర్ణంగా అందించాలని అన్నారు. ప్రతి అధికారి ఎన్నికల నిబంధనల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఎన్నికల విధులు కేటాయించిన సిబ్బంది తప్పనిసరిగా శిక్షణ కార్యక్రమాలకు హాజరయ్యేలా చూడాలని అన్నారు.

పోలింగ్ ప్రక్రియ పర్యవేక్షణకు కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, పోలింగ్ ప్రక్రియ వెబ్ కాస్టింగ్ లేదా సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షించేలా చూడాలని అన్నారు. స్ట్రాంగ్ రూమ్ , కౌంటింగ్ ఏర్పాట్లు కట్టుదిట్టంగా ఉండేలా చూడాలని అన్నారు. బ్యాలెట్ పేపర్ ముద్రణకు చర్యలు తీసుకోవాలని, అవి ఎట్టి పరిస్థితుల్లో బయటకు పోకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యం లో ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వేలన్స్ బృందాలు మరింత విస్తృతంగా విధులు నిర్వహించాలని అన్నారు.

సమీక్ష లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో మొదటి విడతలో 149



ఎంపిటిసి, 10 జడ్పిటిసి స్థానాలకు ఎన్నికలు జరగనున్నట్లు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ అధికంగా ఉంటుందని, అధికారులు నిబంధనల పట్ల అవగాహన లేని పక్షంలో విధుల నిర్వహణ కఠినతరం అవుతుందని అన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది తమ హక్కులు, బాధ్యతలు సంపూర్ణంగా తెలిసి ఉండాలని, ప్రతి రూల్ పొజిషన్ పై అవగాహన కలిగి ఉండాలని అన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అవసరమైన రిటర్నింగ్ అధికారులు, పోలింగ్ అధికారులు, ఇతర సిబ్బందికి రెండు దఫాలుగా శిక్షణ కార్యక్రమాలు విజయవంతంగా అందించామని కలెక్టర్ తెలిపారు. ట్రైనింగ్ కు హాజరు కాని సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేశామని అన్నారు. ఖమ్మం జిల్లాలో ప్రతి మండలానికి ఒకటి చొప్పున మొత్తం 20 ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు, 15 స్టాటిక్ సర్వీసెస్ బృందాలను ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం జిల్లాలో ఉన్న 713 పోలింగ్ లొకేషన్స్ లలో సీసీ కెమెరాలు, వెబ్ కాస్టింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని అన్నారు. జిల్లా కలెక్టరేట్ లో కమాండ్ కంట్రోల్ ఏర్పాటు చేసి పోలింగ్ ప్రక్రియ ను పూర్తి స్థాయిలో మానిటరింగ్ చేసేందుకు చర్యలు తీసుకున్నామని అన్నారు. స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రం, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల ఏర్పాటుకు



అవకాశం ఉన్న భవనాలను పరిశీలించడం జరిగిందని, బ్యాలెట్ పేపర్ ను పకడ్బందీగా ముద్రణ చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేశామని అన్నారు. మీడియా సెంటర్ ఏర్పాటు చేసి ఎప్పటి కప్పుడు ఎన్నికలకు సంబంధించిన విషయాలు మీడియాకు తెలిసేలా చర్యలు చేపట్టామని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి రిపోర్టింగ్ పక్కాగా జరిగేలా వ్యవస్థ ఏర్పాటు చేసుకున్నామని అన్నారు.

ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల ప్రచార ఖర్చుల మానిటరింగ్ ప్రక్రియ నిబంధనల ప్రకారం జరగాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ సందర్భంగా ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై తదుపరి చర్యలు తీసుకునేందుకు వీలుగా కంట్రోల్ రూమ్, అవసరమైన అకౌంటింగ్ బృందాలు, స్టాటిక్ సర్వేలెన్సు, వీడియో సర్వేలెన్సు, ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు ఏర్పాటు చేశామని అన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య , డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, డిఆర్డిఓ సన్యాసయ్య, డిపిఓ ఆశాలత, ఆర్టిఓ వెంకట రమణ, సిపిఓ ఏ. శ్రీనివాస్, జిల్లా ఉపాధి కల్పన అధికారి శ్రీరామ్, డి.వై.ఎస్.ఓ. సునీల్ రెడ్డి, డిసిఓ గంగాధర్, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, జిల్లా వ్యవసాయ అధికారి జి. పుల్లయ్య, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బయ్యారం వామపక్ష అసలైన నాయకుడు పుసులూరి రంగన్న

**-మాజి ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య.**

**-సిపిఐ జిల్లా కార్యదర్శి విజయసారథి,**




**బయ్యారం/అక్టోబర్ 9(జర్నలిస్ట్ వార్త):** సిపిఐ పార్టీలో వామపక్ష భావజాలంతో పేదల అభ్యున్నతికి,సమాజ శ్రేయస్సు కు దోహదాపడడానికి, కుటుంబానికి సమ న్యాయంతో వ్యవహరించిన మహనీయుడని సిపిఐ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బి. విజయసారథి అన్నారు. పుసులూరు రంగన్న సంస్మరణ సభ గురువారం కమ్మ ఫంక్షన్ హాలులో సిపిఐ మండల కార్యదర్శి సారక్క శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఉమ్మడి జిల్లా కార్యదర్శి భాగం హేమంతరావు,సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య,ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య పాల్గొని మాట్లాడుతూ కుటుంబంలో ,సమాజంలో అందరి మన్నలను పొంది సిపిఐ పార్టీ అభివృద్ధికి పాటుపడిన వ్యక్తి అన్నారుఒకే పార్టీలో ఉంటూ పార్టీని వీడకుండా పలువురికి ఆదర్శంగా పనిచేశారని తెలిపారు. నిత్యం పేద ప్రజల బాగోగుల కోసం తపించే వారని తన జీవితంలో రంగన్న భార్య ఈ మధ్యకాలంలో అనారోగ్యంతో మృతి చెందడం,అది మరిచిపోక ముందే సిపిఐ పార్టీ సభ్యులు రంగన్నను కోల్పోవడం పార్టీకి,కుటుంబ సభ్యులకు తీరని నష్టమని ఆవేదన వ్యక్తం చేశారు. వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. రంగన్న సంస్మరణ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు శ్రీలత, శ్రీలక్ష్మిఅమ్మానాన్న ప్రేమలను ఎన్నటికీ మర్చిపోము అని వారి తండ్రి సంస్మరణ సభలో గుర్తు చేసుకొని కన్నీటి పర్వంతమయ్యారు. మా అమ్మా నాన్నలు ఆడపిల్లలమని ఎప్పటికీ దిగులు పడలేదని,మా పెళ్లిళు అయిన తర్వాత కూడా అల్లుళ్లను కూడా సొంత కొడుకుల వలె ప్రేమించారని ,వారి సేవలను గుర్తు చేసుకున్నారు. మా అమ్మానాన్నలు ఆస్తిపాస్తులు ఇవ్వకున్నా,మంచి సంస్కారం ఇచ్చారని వారి లాగా మా అత్త వారి కుటుంబ సభ్యులు ఎంతో తోడ్పాటును ఇచ్చారని,ఈ సందర్భంగా వారి కి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్,సిపిఎం మండల కార్యదర్శి నంబూరి మధు, జిల్లా కార్యవర్గ సభ్యులు మండ రాజన్న,కాంగ్రెస్ పార్టీ నాయకులు,తిరుమల ప్రభాకర్ రెడ్డి,మూల మధుకర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంప పెట్టు



**స్టేషన్ ఘన్పూర్/అక్టోబర్9 (జర్నలిస్ట్ వార్త):** హైకోర్టు తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటి దని బిజెపి అనుబంధ బిసి సంఘం జిల్లా నాయకుడు మందపురం సతీష్ అన్నారు. మండలంలోని ఇప్పగూ డెంలో ఆయన మాట్లాడుతూ బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు అంటూ యావత్ బీసీ కులాలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం నిజంగా చిత్తశుద్ధి ఉంటే 42 బీసీ రిజర్వేషన్లలో ముస్లింలను తొలగించి 56 శాతం ఉన్న మా బీసీ కులాలకు మాత్రమే 42 శాతం రిజర్వేషన్ ప్రకటిస్తే బిజెపి పార్టీ కేంద్ర మంత్రులు, ఎమ్మెల్యే లు, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, నాయకులు అందరూ మీకు మద్దతుగా నిలబడటానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. కానీ ఎన్నికలకు పోయే ధైర్యం లేక బీసీ కులాలను తప్పుద్రోవ పట్టించడమే అవుతుందని, బీసీ కులాలపై లేని ప్రేమను చూపిస్తున్నట్టు నటిస్తున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ కులాలలోని చిన్న చితక కులాలకుకూడా42శాతం రిజర్వేషన్ ఇచ్చే దమ్ముందా ఆలోచించాలని అన్నారు.

# చల్లా సుధీర్ రెడ్డి సహకారంతో తాటికొండకు బ్యాంకు మంజూరు





TELANGANA GRAMEENA BANK

BUILDING REQUIRED FOR RENT

Location: Thatikonda, District: Janagama, Cell: 8331035157

Sd/- Authorised Officer, HEAD OFFICE, HYDERABAD.

**స్టేషన్ ఘన్పూర్/అక్టోబర్9 (జర్నలిస్ట్ వార్త) :** స్టేషన్ ఘన్పూర్ మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి, తాటికొండ గ్రామ మాజీ సర్పంచ్ చల్ల ఉమా సుధీర్ రెడ్డి సహకారంతో మండలంలోని తాటికొండ గ్రామానికితెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ మంజూరు కావడం జరిగింది. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజల కోరిక మేరకు బ్యాంక్ అధికారులతో మాట్లాడి బ్యాంకును మంజూరి చేయించడం జరిగింద ని తెలిపారు. త్వరలోనే బ్యాంకు ను ప్రారంభిస్తారని తెలిపారు. గ్రామానికి ఎలాగైనా బ్యాంకు తీసుకురా వాలని గట్టి పట్టుదలతో కృషి చేసిన గ్రామ మాజీ సర్పంచ్ చల్లా ఉమాసుధీర్ రెడ్డిని ,స్టేషన్ఘన్పూర్ మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డిని గ్రామ ప్రజలు అభినం దించారు.

## ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిన కాంగ్రెస్ పార్టీని

# స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓడిద్దాం...

**ఖమ్మం జిల్లాలో బిఆర్ఎస్ హయాంలో తెలంగాణ సాధకుడు కెసిఆర్ చేసిన అభివృద్ధి తప్పితే...**

**జిల్లాకి ముగ్గురు మంత్రులు చేసిందేంటో చెప్పుకోలేని పరిస్థితి..**

**అహర్నిశలు పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకే స్థానిక సంస్థ ఎన్నికల్లో పెద్దపీట...**

**బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ అధ్యక్షన ఖమ్మం జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం...**





**ఖమ్మంబ్యూరో/అక్టోబర్9(జర్నలిస్ట్ వార్త):** కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను ప్రజా క్షేత్రంలో ఎండబెట్టడం కోసం ప్రతి కార్యకర్త నడుంబిగించి పనిచేయాల్సిన సమయం ఆసన్నమైందని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ అన్నారు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు రాష్ట్ర పార్టీ రూపొందించిన కాంగ్రెస్ బాకీ కార్డులను ఇంటింటికి చేరవేసే బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. అమలు కానీ హామీలలతో తెలంగాణ ప్రజలను నయవంచన చేసిన కాంగ్రెస్ పార్టీకి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. స్థానిక ఎన్నికల్లో గెలుపు కోసం గ్రామస్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు పక్కా ప్రణాళికతో నాయకులు కార్యకర్తలు పనిచేయాలని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన జిల్లా నాయకత్వం.

జిల్లా పార్టీ కార్యాలయంలో సమన్వయం కోసం ఎన్నికల సెల్, లీగల్ సెల్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఆగడాలను నిర్బంధాలను ఎదుర్కోవటం కోసం కార్యకర్తలకు జిల్లా కేంద్రం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందన్నారు. సన్నాక సమావేశం అనంతరం నియోజవర్గాల వారీగా ముఖ్య నేతలతో సమావేశాలు నిర్వహించి పార్టీ నియోజకవర్గ ఇన్చార్జిల నాయకుల అభిప్రాయాలను తీసుకున్నారు. జిల్లాలోని ఐదు నియోజకవర్గాల ముఖ్య కార్యకర్తలతో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, కందాల ఉపేందర్ రెడ్డి, బానోతు చంద్రావతి మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు, లకావత్ గిరిబాబు, బానోత్ మంజుల. తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎన్నికైన నవీన్ యాదవ్ కి శుభాకాంక్షలు తెలిపిన, లక్ష్మణ్



**ఖమ్మంబ్యూరో/అక్టోబర్9 (జర్నలిస్ట్ వార్త):ద** ఖమ్మం జిల్లా తల్లాడ మండలం జట్ట లక్ష్మణరావుజూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిగా నవీన్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలుసుకొని శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఖరారయ్యారు. మాజీ ఎంపీలు, మాజీ మేయర్, సీనియర్లతో పోటీపడిమరీ అతడు ఈ సీటు దక్కించుకున్నారు. తెలంగాణలో ఎన్నికల హడావిడి మొదలయ్యింది. .జూబ్లీహిల్స్ ఉపఎన్నికతో పొలిటికల్ హీట్ పెరిగింది. ఇప్పటికే జూబ్లీహిల్స్ ఉపఎన్నికల షెడ్యూల్ వెలువడింది... ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించాలని జట్ట లక్ష్మణరావు కోరుకుంటున్నారు

# హైకోర్టు తీర్పు ఆక్షేపనీయం

**బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు - అనివార్యంగా అమలు చేయాలి**

**నేదునూరి రాజమౌళి -బీసీ హక్కుల రాష్ట్ర సాధన సమితి ఉప ప్రధాన కార్యదర్శి**




**హనుమకొండ, బ్యూరో/అక్టోబర్9(జర్నలిస్ట్ వార్త):** రాష్ట్ర శాసనసభలో ప్రభుత్వ, ప్రతిపక్ష పార్టీలన్నీ ఏకగ్రీవంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని తీర్మానం చేసినా, కొందరు నేతలను ప్రోత్సహించి టీఆర్ఎస్, బీజేపీలు దొడ్డిదారిన హైకోర్టులో పిటిషన్ వేయించడం దుర్మార్గమైన చర్య అని నేదునూరి రాజమౌళి బీసీ హక్కుల రాష్ట్ర సాధన సమితి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి విమర్శించారు. గురువారం హనుమకొండలోని బాలసముద్రంలో జరిగిన సమావేశంలో ప్రధాన అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, “శాసనసభ ద్వారా ఆమోదించిన చట్టాన్ని గవర్నర్ పెండింగ్‌లో పెట్టడం, కోర్టు స్టే ఇవ్వడం ప్రజాస్వామ్యానికి అపహాస్యం” అని వ్యాఖ్యానించారు. జీ.ఓ. నంబర్ 9 ద్వారా రిజర్వేషన్లు పెంచిన రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతించాల్సిన బదులు, దొడ్డి దారి ద్వారా అడ్డుకోవడం అప్రజాస్వామికమని ఆయన పేర్కొన్నారు. 56 శాతం ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడమే సామాజిక న్యాయం. కోర్టు తీర్పులు బ్రహ్మపదార్థం కావు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వ నిర్ణయాలే శిరోధార్యం కావాలి,” అని నేదునూరి రాజమౌళి స్పష్టం చేశారు. హైకోర్టు తీర్పు నేపథ్యంలో రాజకీయ పార్టీలు వెంటనే బీసీ రిజర్వేషన్లకు మద్దతు తెలుపుతూ అఫిడవిట్లు సమర్పించాలని కోరారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి న్యాయపోరాటాన్ని కొనసాగించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో బీసీ హక్కుల రాష్ట్ర సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు టి. వెంకటరాములు, జిల్లా అధ్యక్షులు సదానందం, న్యాయవాది సామాజికవేత్త సాయి నరేందర్, దొమ్మాటి ప్రవీణ్‌కుమార్, గుంటి రాజేందర్, కె. రవి తదితరులు పాల్గొన్నారు.

# మనోవేదనతో సిఆర్పిఎఫ్ జవాను ఉరేసుకుని ఆత్మహత్య






**హుజురాబాద్/అక్టోబర్9 (జర్నలిస్ట్ వార్త):** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలం కాట్రపల్లి గ్రామానికి చెందిన సిఆర్పిఎఫ్ జవాను పెరుమండ్ల రాజ్ కుమార్ (38) కుటుంబ కలహాలతో ఆత్మహత్య చేసుకున్న సంఘటన గ్రామంలో విషాదాన్ని నింపింది. గ్రామస్తుల కథనం ప్రకారం.. కాట్రపల్లి కి చెందిన రాజ్ కుమార్ జార?ండ్ రాష్ట్రంలో సిఆర్పిఎఫ్ లో సీనియర్ జవాన్ ఉద్యోగం చేస్తూ, ఇటీవల దసరా సెలవుల సందర్భంగా స్వగ్రామం కాట్రపల్లి కి వచ్చాడు. గత మూడు రోజుల క్రితం అత్తగారింటికి వెళ్లి భార్యను కలిశాడు. అప్పటి నుండి ఇంటికి వచ్చి మౌనంగా ఉంటూ మానసిక ఆందోళనకు లోనైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. బుధవారం సాయంత్రం సుమారు ఐదు నుంచి ఆరు గంటల మధ్య ఇంట్లో ఎవరూ లేని సమయంలో, ముందుగానే కొనుగోలు చేసిన నైలాన్ తాడుతో ఇంటి టెర్రస్ లోని సీలింగ్ ఫ్యాన్కు ఉరేసుకుని జీవితం ముగించుకున్నాడు. ఆ సమయమూలో అతని భార్య, రెండేళ్ల కుమార్తె శ్రీనిక పుట్టింటిలో ఉండగా తల్లిదండ్రులు పని మీద బయటకు వెళ్లారు. సాయంత్రం ఇంటికి వచ్చి చూడగా తలుపు వేసి ఉండడంతో పైకి వెళ్లి టెర్రస్ లో చూడగా ఫ్యానుకు ఉరేసుకొని ఉండడంతో తల్లిదండ్రులు ఒక్కసారిగా గుండెలవిసెల రోదించారు. రాజ్ కుమార్ సూసైడ్ నోట్ రాసి తన కుమార్తె శ్రీనిక తన భార్య వద్ద గాని అత్తమామల వద్ద గాని ఉండవద్దని తన తల్లిదండ్రులు పెంచి పెద్ద చేయాలని స్పష్టంగా పేర్కొనడంతో తన భార్యతో తనకున్న విభేదాలను వెల్లడిస్తుంది. రాజ్ కుమార్ ముందుగా ఒక యువతిని పెళ్లి చేసుకుని విడాకులు తీసుకున్న అనంతరం మళ్లీ రెండో పెళ్లి వరంగల్ జిల్లాకు చెందిన యువతీతో పెళ్లి చేసుకోగా ఆమెతో కూడా విభేదాలు రావడంతో జీవితంపై విరక్తి చెంది ఈ ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని పలువురు భావిస్తున్నారు. ఈ ఘటనపై రాజ్ కుమార్ తండ్రి బిక్షపతి పోలీసులకు ఫిర్యాదు చేయగా, పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతి చెందిన విషయాన్ని సిఆర్పిఎఫ్ ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చారు. సూసైడ్ నోట్లో తన పై ఆఫీసర్లు ఎవరెవరికి సమాచారం ఇవ్వాలి అనేది స్పష్టంగా సెల్ నెంబర్లతో సహా రాయడం బట్టి చూస్తే తను చనిపోయిన తన కూతురు, తల్లిదండ్రులు గొప్పగా బ్రతకాలని ఓ వ్యక్తిగా పడిన తపన స్పష్టమవుతుంది. అయితే భార్య భర్తల మధ్య తలెత్తిన విభేదాలతోనే ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని గ్రామస్తులు పేర్కొంటున్నారు. పోలీస్ లు సమగ్ర దర్యాప్తు జరిపితే ఆత్మహత్యకు గల పూర్తి కారణాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

## సుప్రీం న్యాయస్థాన దళిత ప్రధాన న్యాయమూర్తి గావాయ్ పై జరిగిన దాడిని

# తీవ్రంగా ఖండించిన ఎమ్మార్పీఎస్ నాయకులు

### దళితులపై దాడులు చేయడం సిగ్గుచేటు - బొడ్డు దయాకర్ మాదిగ



**హనుమకొండ బ్యూరో /అక్టోబర్9(జర్నలిస్ట్ వార్త):** ధర్మసాగర్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సోంపెల్లి అన్వేష్ మాదిగ ఆధ్వర్యంలో మండల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మార్పీఎస్ జాతీయ రాజకీయ బ్యూరో సభ్యులు బొడ్డు దయాకర్ మాదిగ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా దళితులపై జరుగుతున్న దాడులు, దౌర్జన్యాలు, హత్యలు రోజురోజుకీ పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వాలు మాత్రం చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్నాయని ఆయన విమర్శించారు. ఇటీవల రెండు దళితులపై జరిగిన దాడులు, అలాగే సుప్రీం న్యాయస్థాన ప్రధాన న్యాయమూర్తి గావాయ్ పై చెప్పుతో చేసిన దాడి, తెలంగాణ రాష్ట్రంలో దళిత మంత్రి అడ్లూరి లక్ష్మణ్ పై జరిగిన మాటల దాడి దళితులపై కొనసాగుతున్న అసహనానికి నిదర్శనమని పేర్కొన్నారు. దేశంలో ప్రతిరోజు ఎక్కడో ఒకచోట దళితులపై దాడులు జరుగుతున్నాయని, పైకి మాత్రం ప్రభుత్వం దళిత సంక్షేమం గురించి గొప్పలు చెప్పుకుంటున్నదని, కానీ వాస్తవానికి దాడులు మాత్రం ఆగడం లేదని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దళితులపై దాడులు జరగకుండా కఠినమైన చట్టాలు తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి గంగారపు శ్రీనివాస్ మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్ మాదిగ, జిల్లా నాయకులు పాడిశెట్టి ప్రతాప్ మాదిగ, మండల అధ్యక్షులు సోంపెల్లి అన్వేష్ మాదిగ, వీహెచ్పీఎస్ మండల అధ్యక్షులు మాచర్ల బాబు మాదిగ, ఎం.ఎస్.పి మండల అధ్యక్షులు ఎం.డి. శంషుద్దీన్, మండల ఉపాధ్యక్షులు సింగాపురం పవన్ మాదిగ, మండల నాయకులు గొల్లపల్లి అనిల్ మాదిగ, ప్రధాన కార్యదర్శి చిలుక రాజు, బొక్క ప్రేమ్, నక్క ప్రవీణ్, గబ్బెట సిద్దు, గంగారపు ప్రదీప్, టిల్లు తదితరులు పాల్గొన్నారు.

## నగరా ప్రితం ని సన్మానించిన

# వర్ధన్నపేట కాంగ్రెస్ నాయకులు



**హనుమకొండ బ్యూరో/అక్టోబర్9(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ రాష్ట్ర దళిత సంఘాల అభివృద్ధి సంస్థ కార్యాలయంలో గురువారం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ దళిత విభాగం అధ్యక్షుడు,తెలంగాణ రాష్ట్ర దళిత అభివృద్ధి సంస్థ అధ్యక్షుడు నగరా ప్రితంని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు నరుకుడు వెంకటయ్య, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి పోషాల వెంకన్నగౌడ్, వర్ధన్నపేట మండల కాంగ్రెస్ దళిత విభాగం ప్రతినిధి కాంధిక ఎల్లస్వామిలు కలిసి శాలువాతో సన్మానించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, దళితుల అభివృద్ధి కోసం అధ్యక్షుడు నగరా ప్రితం చేస్తున్న సేవలు ప్రశంసనీయమని, కాంగ్రెస్ బలోపేతానికి ఆయన కృషి ఎనలేనిదని అభిప్రాయపడ్డారు.

# అడుగడుగునా జనంతో మమేకం

### జగన్ కాన్వాయ్‌లో భారీగా జనం రాక -స్టీల్ ప్లాంట్ కార్మికులకు భరోసా





**అనకాపల్లి,అక్టోబర్9(జర్నలిస్ట్ వార్త):** మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అనకాపల్లి జిల్లా పర్యటన నేపథ్యంలో జాతీయ రహదారిపై జనం గుమిగూడొద్దని పోలీసులు ఆంక్షలు విధించినా అందుకు విరుద్ధంగా వైకాపా శ్రేణులు భారీగా చేరారు. అయితే, రోడ్డు మార్గంలో వెళ్తున్న జగన్‌ను కలిసేందుకు ప్రజలు, వైకాపా కార్యకర్తలు రోడ్లపైకి చేరుకున్నారు. పోలీసులు విధించిన ఆంక్షలను జగన్ లెక్కచేయకుండా మార్గమధ్యంలో అక్కడక్కడా ఆగుతూ ప్రజల నుంచి వినతులు తీసుకున్నారు. దీంతో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోయి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పలు చోట్ల అంబులెన్సులు సైతం వెళ్లలేని పరిస్థితులు నెలకొన్నాయి. విశాఖపట్నంలో జగన్ రోడ్ షో జనసందోహం మద్ద కొనసాగింది. తాడేపల్లిలోని తన నివాసం నుంచి విశాఖపట్నం ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్న ఆయన విశాఖ ఎయిర్ పోర్ట్ నుంచి నర్సీపట్నం రోడ్డు మార్గాన బయల్దేరారు.. పోలీసులు షరతుల మధ్య జగన్ టూర్ పై ఉత్కంఠ కొనసాగగా, పోలీసులు నిర్దేశించిన పెందుర్తి., అనకాపల్లి మీదుగా మెడికల్ కాలేజ్ దగ్గరకు చేరుకున్నారు. కాకాని నగర్ దగ్గర వైఎస్ జగన్‌ను వైజాగ్ స్టీల్ ఎ÷-లాంట్ కార్మికులు కలిశారు.. ఈ సందర్భంగా తమ సమస్యలపై జగన్‌కు వినతి పత్రం అందజేశారు. స్టీల్ ప్లాంట్ కార్మికులకు వైఎస్సార్‌సీపీ అండగా ఉంటుందని జగన్ భరోసా ఇచ్చారు.. 10 నిముషాలకు పైగా కార్మిక సంఘాల నాయకులతో మాట్లాడారు. ఆ తర్వాత రోడ్ షోలో జగన్ ను కలిశారు న్యాయవాదులు.. తమ సమస్యలపై వినతి పత్రం అందజేశారు.. అండగా ఉంటానని లాయర్లకు హామీ ఇచ్చారు.. మరోవైపు, వైఎస్ జగన్‌ను కలిసేందుకు బల్క్ డ్రగ్ పార్క్ బాధితులు.. నక్కపల్లి మండలానికి చెందిన 16 గ్రామాల మత్స్యకారులు రాగా.. జి.భీమవరం వద్ద పోలీసులు అడ్డుకున్నారని వైసీపీ నేతలు చెబుతున్నారు.. జగన్‌ను కలిసేందుకు అనుమతి లేదని పోలీసుల అంటుండగా.. కలిసి తీరుతామని పట్టుబట్టారు మత్స్యకారులు. అయితే, వైఎస్ జగన్ రోడ్డు షోకు పెద్ద ఎత్తున తరలివచ్చారు వైసీపీ శ్రేణులు.. ఓవైపు పోలీసులు ఆంక్షలు ఉన్నా.. వాటిని లెక్కచేయకుండా పెద్ద సంఖ్యలో వచ్చి జగన్‌కు స్వాగతం పలికారు.. ఇక, వారికి అభివాదం చేస్తూరోడ్‌లో ముందుకు సాగారు.

## సమస్యలు పరిష్కరించకుండా

# దాటవేసే మనిషిని కాదు

### ఉప్పాడ మత్స్యకారులకు పవన్ కళ్యాణ్ హామీ




**కాకినాడ,అక్టోబర్9(జర్నలిస్ట్ వార్త):** ఉప్పాడ సీ ప్రొటెక్షన్ వాల్ నిర్మిస్తానని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ మాట ఇచ్చారు. ఇప్పటికే ఉప్పాడ- కొణపాక మధ్య తీర రక్షణ పనులు ప్రారంభించినట్లు చెప్పారు. రూ.323 కోట్లతో ఉప్పాడ సీ ప్రొటెక్షన్ వాల్ నిర్మించేందుకు కేంద్రం సానుకూలంగా ఉందని తెలిపారు. ఉప్పాడలో నిర్వహించిన మత్స్యకారుల బహిరంగ సభలో పాల్గొని ఆయన మాట్లాడారు. ఉప్పాడ సీ ప్రొటెక్షన్ వాల్ నిర్మాణంపై ఈ నెల 14న సమావేశం ఉందని గుర్తు చేశారు. ఉప్పాడ సీ ప్రొటెక్షన్ వాల్ నిర్మాణంపై ఈనెల 14న సమావేశం నిర్వహిస్తామని, అలానే ఉప్పాడ సీ ప్రొటెక్షన్ వాల్ నిర్మిస్తామని మత్స్యకారులకు పవన్ కల్యాణ్ హామీ ఇచ్చారు. ఇక పవన్ కల్యాణ్ మాట్లాడుతూ..' రూ.323 కోట్లతో సీ ప్రొటెక్షన్ వాల్ నిర్మాణానికి కేంద్రం సానుకూలం ఉంది. ఉప్పాడ-కొణపాక మధ్య తీరరక్షణ పనులు ప్రారంభించాం. పరిశ్రమల వ్యర్థాల శుద్ధిపై మూడు విడతల్లో పరిశీలిస్తాం. మత్స్యకారులు ఎక్కడికి చెబితే అక్కడికి మూడ్రోజుల్లో వస్తాను. వ్యర్థాలు ఎక్కడ కలుస్తున్నాయో.. అక్కడికే బోటులో వెళ్తాను. ప్రజలను వంచించాలని నాకు ఎప్పుడూ ఉండదు. ప్రజలకు న్యాయం చేయలేనప్పుడు రాజకీయాలు వదిలేసి వెళ్లిపోతాను. 100 రోజుల సమయం ఇస్తే.. కాలుష్యం తగ్గింపుపై ప్రణాళిక రూపొందిస్తాను' అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. కాకినాడలోని కలెక్టరేట్ లో ఉప్పాడ ప్రాంతానికి చెందిన మత్స్యకార ప్రతినిధులు, అధికారులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మత్స్యకారులతో మాట్లాడిన పవన్ వారి సమస్యలను తెలుసు కున్నారు. ఈ సమావేశంలో ఉప్పాడ మత్స్యకారుల సమస్యలపై చర్చించామని పవన్ కల్యాణ్ తెలిపారు. చేపల వేటపై 7 వేలకు పైగా కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని, వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు ఏటా రూ.20 వేలు ఇస్తున్నామని డిప్యూటీ సీఎం అన్నారు. పరిశ్రమల వ్యర్థాల వల్ల మత్స్య సంపద తగ్గిపోతోందనే ఆందోళన ఉందన్నారు. పరిశ్రమలకు వ్యతిరేకం కాదని మత్స్యకారులు చెబుతున్నారు. పరిశ్రమల వ్యర్థాల వల్ల మత్స్యసంపద తగ్గిపోతుందని ఆందోళన చెందుతున్నారు. వ్యర్థాలను శుద్ధి చేయకుండా వదలడం వల్ల మత్స్యసంపద దెబ్బతింటుందని చెబుతున్నారు. ఈ సమస్యను మనమంతా కలసి పరిష్కరించుకుందామని హామీ ఇచ్చారు.

## సిజెఐ గవాయ్‌పై దాడి యత్నం కేసు రాకేశ్ సభ్యత్వాన్ని రద్దు చేసిన బార్ అసోసియేషన్



న్యూఢిల్లీ**అక్టోబర్9(జర్నలిస్ట్ వార్త):** సుప్రీం చీఫ్ జస్టిస్ గవాయ్‌పై దాడికి పాల్పడిన న్యాయవాది రాకేశ్ కిశోర్‌పై సుప్రీంకోర్ట్ బార్ అసోసియేషన్ చర్యలు ప్రారంభించింది. రాకేశ్ సభ్యత్వాన్ని రద్దు చేసింది. దీంతోపాటు న్యాయస్థానం ప్రాంగణంలోకి కూడా ప్రవేశించకుండా ఆయన ఎంట్రీ కార్డును రద్దు చేసింది. తాజా ఉత్తర్వులు తక్షణమే అమల్లోకి వస్తాయని గురువారం విడుదల చేసిన ఓ ప్రకటనలో వెల్లడించింది. సుప్రీంకోర్టులో భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ పై ఓ న్యాయవాది దాడి చేసిన ఘటన తీవ్ర కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఇలాంటి అస్థిరమైన ప్రవర్తన కోర్టు అధికారికి పూర్తిగా తగదని, వృత్తిపరమైన నీతిని తీవ్రంగా ఉల్లంఘించడమేనని పేర్కొంది. సుప్రీంకోర్టు గౌరవాన్ని కూడా కాలరాయడమేనని తెలిపింది. న్యాయవాది రాకేశ్ కిశోర్ చేసిన దాడి స్వతంత్ర న్యాయవ్యవస్థపై.. పవిత్రమైన కోర్టు గది కార్యకలాపాలపై జరిగిన ప్రత్యక్ష దాడిగా అభివర్ణించింది. కాగా.. ఘటన నేపథ్యంలో బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఇప్పటికే రాకేశ్ కిశోర్ లాయర్ లైసెన్స్‌ను తాత్కాలికంగా సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇటీవల ఓ కేసు విచారణ సమయంలో సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్‌పై లాయర్ కిశోర్ తన కాలి బూటుతో దాడికి యత్నించారు. భద్రతా సిబ్బంది అప్రమత్తమై దాన్ని అడ్డుకొని ఆయన్ను బయటకు తరలించారు. ఈ క్రమంలో ఆయన 'సనాతన ధర్మాన్ని అవమానిస్తే సహించేది లేదు' అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సీజేఐ స్పందిస్తూ.. ఇలాంటి బెదిరింపులు తనను ప్రభావితం చేయలేవన్నారు. ఈ ఘటనను ప్రధాని మోదీతో సహా పలు రాజకీయ పార్టీల అగ్రనేతలు, న్యాయవాదుల సంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు.

## శ్రీలంక నేవీ అదుపులో 30మంది తమిళ జాలర్లు

### తమ జలాల్లోకి ప్రవేశించడంతో అదుపులోకి తీసుకున్న నేవీ

కొలంబో,**అక్టోబర్9(జర్నలిస్ట్ వార్త):** అంతర్జాతీయ జల్లాల్లో వేటాడారనే అరోపణలతో శ్రీలంక నేవీ 30 మంది తమిళనాడు మత్స్యకారులను అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు గురువారం తెలిపారు. నాలుగు ట్రాలర్లను స్వాధీనం చేసుకున్నారని అన్నారు. తర్వాత వారిని అధికారికంగా అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు. తమిళనాడు మత్స్యశాఖ సమాచారం ప్రకారం.. బుధవారం ఉదయం రామేశ్వరం జెట్టీ నుండి 339 పడవలకు టోకెన్లు జారీ అయ్యాయి. తంగచిమడం, రామేశ్వరం మరియు ఇతర ప్రాంతాల నుడి మత్స్యకారులు సముద్రంలోకి ప్రవేశించారు. రాత్రి 8.00 గంటల ప్రాంతంలో, పాక్ సరిహద్దు వెంబడి నిఘా విధుల్లో ఉన్న శ్రీలంక నేవీ సిబ్బంది మత్స్యకారులను అదుపులోకి తీసుకుని, వారి పడవలను, వారు పట్టిన చేపలను స్వాధీనం చేసుకున్నారు. వారందరినీ శ్రీలంక నావల్ పోర్ట్‌కు తీసుకువెళ్లి, తర్వాత అరెస్ట్ చేశారు.ఈ అరెస్టులను మత్స్యకారుల నేత జేసు రాజా ఖండించారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే శ్రీలంక ప్రభుత్వంతో మాట్లాడి వారి విడుదలను నిర్ధారించాలని డిమాండ్ చేశారు. ఇది మత్స్యకారుల మనుగడ, జీవనోపాధికి సంబంధించిన ప్రశ్న అని, మౌన ప్రేక్షకుల్లా వ్యవహరించడం సరికాదని కేంద్రాన్ని నిలదీశారు. శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని, ఓడలతో సహా వారిని వెనక్కి తీసుకురావాలని మరో మత్స్యకార నేత అన్నారు.

## 20న తిరుమలలో దీపావళి ఆస్థానం

### ఆర్జిత సేవలను రద్దు చేసిన టిటిడి



తిరుమల,**అక్టోబర్9(జర్నలిస్ట్ వార్త):**తిరుమల శ్రీవారి ఆలయంలో దీపావళి పండుగ సందర్భంగా అక్టోబరు 20 తేదీన దీపావళి ఆస్థానాన్ని టీటీడీ శాస్త్రోక్తంగా నిర్వహించనుంది. దీపావళి ఆస్థానం కారణంగా అక్టోబరు 20న కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం సేవలను టీటీడీ రద్దు చేసింది. తోమాల, అర్చన సేవలను ఏకాంతంగా నిర్వహిస్తారు.దీపావళి నాడు ఉదయం 7 నుండి ఉదయం 9 గంటల వరకు బంగారు వాకిలి ముందు గల ఘంటా మండపంలో దీపావళి ఆస్థానం జరుగుతుంది. ఆస్థానంలో భాగంగా శ్రీమలయప్పస్వామి దేవేరులతో కలిసి ఘంటా మండపంలో ఏర్పాటుచేసిన సర్వభూపాల వాహనంలో గరుడాళ్వార్‌కు అభిముఖంగా వేంచేపు చేస్తారు. సేనాధిపతి అయిన శ్రీ విష్వక్సేనులవారిని కూడా స్వామివారి ఎడమ పక్కన మరొక పీఠంపై దక్షిణ ఆభిముఖంగా వేంచేపు చేస్తారు. ఆ తరువాత స్వామివారికి ప్రత్యేక పూజ, హారతి, ప్రసాద నివేదనలను అర్చకులు ఆగమోక్తంగా నిర్వహిస్తారు. దీంతో దీపావళి ఆస్థానం పూర్తవుతుంది. కాగా సాయంత్రం 5 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారు సహస్ర దీపాలంకరణ సేవలో పాల్గొని, ఆలయ నాలుగు మాడ వీధులలో విహరించి భక్తులను కటాక్షించనున్నారు.

## హైదరాబాద్‌లో ఈగిల్ టీమ్ దాడులు

### భారీ మొత్తంలో మాదకద్రవ్యాల పట్టివేత

హైదరాబాద్,**అక్టోబర్9(జర్నలిస్ట్ వార్త)::** హైదరాబాద్ నగరంలో పోలీసులు భారీ మొత్తంలో మాదకద్రవ్యాలను పట్టుకున్నారు. జీడిమెట్లలో 220 కిలోల ఎఫిడ్రిన్‌ను స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ అంతర్జాతీయ మార్కెట్‌లో రూ.72 కోట్లు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. దేశీయంగా రూ.10 కోట్లు ఉంటుందన్నారు. నగరంలోని ఓ రసాయన పరిశ్రమలో తయారు చేసినట్లు గుర్తించారు. ఈ కేసులో నలుగురు నిందితులను అరెస్టు చేశారు. మరొకరు పరారీలో ఉన్నారని పోలీసులు వెల్లడించారు. ఈ మాదకద్రవ్యాల తయారీలో ప్రధాన నిందితుడిగా శివరామకృష్ణ ఉన్నట్లు గుర్తించారు. డ్రగ్ తయారీకి వాడిన ఫార్ములాను సైతం స్వాధీనం చేసుకున్నారు. ఈగిల్ టీమ్ దాడిలో ఈ ఘటన వెలుగు చూసింది